కర్నూలు | నంద్యాల
వార్త
16 మే , 2023 మంగళవారం పేజీలు 4

స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ సృజన

కర్నూలు, మే 15, ప్రభాతవార్త : ప్రజలు సంతృప్తి చెందేలా స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. గుమ్మళ్ల సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డి ఆర్ వో నాగేశ్వర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంతో పాటు సచివాలయాల్లో మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించే స్పందన లోనూ, " జగనన్నకు చెబుదాం" వెబ్సైట్ ద్వారా, 'జగనన్నకు చెబుదాం' లో 1902 నంబర్ కు కాల్ చేసి, ప్రజలు సమస్య లను తెలియ చేయడం జరుగుతోందన్నారు.. ఈ సమస్యలను అన్నింటినీ గడువు లోపు నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. 1902 కు కాల్ చేసిన సమస్యలు సంబంధించిన శాఖల అధికారులకు పుష్ చేయబడతాయని, 2,3 గంటలకు ఒకసారి ఈ లాగిన్స్ ఓపెన్ చేసుకుని సమస్యలను చూస్తూ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు...సచివాలయాల స్థాయిలో ఇంకా ఈ సమస్యలను చూడడం లేదని, మండల స్పెషల్ ఆఫీసర్ లు, తహశీల్దార్లు, ఎంపిడివో లు, జడ్పీ సీఈవో లాగిన్ ఓపెన్ చేసి సమస్యలను చూసేలా సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చిన సమస్యలను అర్జీదారుడు సంతృప్తి చెందేలా గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..సమస్యలు రీ ఓపెన్ కాకుండా ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు..ఈకార్యక్రమంలో జిల్లా,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

స్పందనతోనే సత్వర న్యాయం

: విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం..
: స్పందన కార్యక్రమానికి 66 ఫిర్యాదులు....

**కర్నూలు క్రైమ్,మే,15,ప్రభాతవార్త ఃఃః

భానుడు విజృంభణ

(మొదటి పేజీ తరువాయి) : ప్రస్తుతం 45 డిగ్రీలు దాటని ఉష్ణోగ్రతలు ముందు ముందు 46 నుంచి 47 డిగ్రీలకు చేరుకునే అవకాశం ఉందని ఐఎండీ కూడా అంచనా వేసింది. మరో వారం రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఎండలు మండిపోతున్నాయి. కాగా, ఎండల తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో 45 డిగ్రీలకన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ప్రకటించింది. రాష్ట్రంలోని 135 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, మరో 173 మండలాల్లో వడగాల్పులకు ఆస్కారం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

పొంచి ఉన్న వడదెబ్బ ముప్పు..

ఇక, వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరించారు. ఒక్కోసారి ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. అలాగే, వ్యాధులు సోకే అవకాశం కూడా ఉంది. అందుకే వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచించారు. వేసవిలో చెమట ఎక్కువ పడుతుంది. సాధ్యమైనంత వరకు ప్రతీ ఒక్కరు 4 నుంచి 5 లీటర్ల నీటిని తీసుకోవాలి. కూల్ డ్రింక్స్ కు బదులుగా మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని సూచించారు. ఎండలో తిరిగి ఇంటికి వచ్చిన వారు నిమ్మరసం తీసుకోవడం మంచిదన్నారు. వేసవి తాపం నుంచి ఉపశమనం కోసం కర్బూజ, కీరా దొస.. ఇలా నీరు అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలి. సాధ్యమైనంతవరకు నల్లటి దుస్తులు ధరించొద్దు. బాగా వదులుగా ఉండే దుస్తులే ధరించాలి. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. అవసరమైతే తప్ప సాధ్యమైనంతవరకు ఇంటి పట్టునే ఉండటం మంచిది. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే ఉదయం 11 గంటల లోపు పనులు పూర్తి చేసుకోవాలి. బయటకు వెళ్లే వారు ఎండ నుంచి రక్షణ కోసం కూలింగ్ గ్లాసెస్, టోపీ, హెల్మెట్, గ్లౌజ్ లు వాడాలి. బయటికి వెళ్లే ముందు సన్ స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. మసాలాతో వండిన ఆహారానికి సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలని డాక్టర్లు సూచించారు.

ఏపీలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. వడగాలులతో అల్లాడుతున్నారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పలు ప్రాంతాలలో 45 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత రికార్డు అయింది. ఈ రోజు, రేపు ఏపీలో ఇదే పరిస్థితి కొసాగుతుందన వాతావరణ శాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఎండ సమయంలో ప్రయాణాలు తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. మరో 127 మండలాల్లో వడగాలుల తీవ్రత ఎక్కువ గా ఉంటుందని..తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదివారం 45 డిగ్రీల వరకు చేరాయి. వడగాలుల తీవ్రత అధికమైంది. ఇంకా రెండు రోజులు వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. సోమవారం రాష్ట్రంలోని 127 మండలాల్లో తీవ్ర వగడాలులు 173 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని అప్రమత్తం చేసింది. అదే విధంగా మంగళవారం 92 మండలాల్లో వడగాలులు..190 మండలాల్లో తీవ్ర వడగాలులు ఉంటాయని సంస్థ వెల్లడించింది. ఈ వడ గాలుల సమయంలో అవసమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తం చేసింది. సోమవారం పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45-47 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంది. సాధ్యమైనంత వరకు ఎండ సమయంలో బయటకు వెళ్లకుండా ఉండటం మంచిందని సూచనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అందరూ జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. బయటకు వెళ్లే టప్పుడు ఎండతగలుకుండా తగిన విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే శరీరానికి చలువ చేసే ఆహారం తీసుకోవాలి. శరీరాన్ని ఎప్పుడూ హైడ్రేట్ గా ఉంచుకోవాలి. ఎండాకాలంలో మనం తీసుకొనే ఆహారం కూడా ఆరోగ్యాన్ని చాలా ప్రభావితం చేస్తుంది. మీ శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడే ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. తాజా పండ్లు, కూరగాయలు వంటివి తగినంత నీరు, పోషకాలతో నిండి ఉంటాయి. వేడి వాతావరణాన్ని అధిగమించడానికి ఇవి మీకు సాయపడతాయి. పుచ్చకాయ, సీతాఫలం, కీరదొస, స్ట్రాబెర్రీలు, పాలకూర, బచ్చలికూర వంటివి తీసుకోవడానికి ప్రయత్నించండి. వీటితో పాటు, కొబ్బరి నీరు, ఐస్డ్ టీ, నిమ్మరసం వంటి హైడ్రేటింగ్ పానీయాలు తీసుకోవాలి.

పుస్తక పఠనముతో విజ్ఞానము పెరుగుతుంది

కోవెలకుంట్ల,మే 15,ప్రభాతవార్త : పుస్తక పఠనముతో విద్యార్థుల జ్ఞానము మరింత పెరుగుతుందని సంజామల గ్రందాలయ అదికారి బాలతిమ్మారెడ్డి చెప్పారు.వేసవి విజ్ఞాన శిబిరాల్లో బాగంగా సంజామల గ్రందాయంలో విద్యార్థులకు పుస్తక ప్రదర్శణ కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ విద్యార్తులు పుస్తకాలు చదువడము ద్వారా విజ్ఞానము బాగు పెరుగుతుందని చెప్పారు. అందుకే గ్రందాలయాల్లో వివిద రకాల పుస్తకాలను సమకూర్చడము జరిగిందని చెప్పారు.

వర్కూరులో శిథిలావస్థకు చేరిన ఒవర్ హెడ్ ట్యాంక్

- ఇప్పుడా.. అప్పుడా ... కూలేందుకు సిద్ధంగా ఉన్న ట్యాంకు

- అధికారులకు విన్నవించినా.. ఆలకించే వారే కరువయ్యారు

కోడుమూరు, మే 15, ప్రభాతవార్త : కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలో ప్రజలకు తాగు నీటిని అందించే ఒవర్ హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరుకుంది. గ్రామంలో 1986 అప్పటి తెలుగు దేశం ప్రభుత్వ హయంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న కె.ఇ క్రిష్ణమూర్తి ఒవర్ ట్యాంకును ఏర్పాటు చేసి ప్రారంభం చేశారు. ఈ ట్యాంకు నిర్మించి దాదాపు 36 ఏళ్లు కావస్తోందన్న విషయంను అక్కడ ఉన్న శిలాఫలకం చూపిస్తోంది. అప్పటి నుంచి ట్యాంకుకు సంబంధించిన ఎలాంటి మర్మత్తులు చేపట్టిన దాఖలాలు లేవు. అందుకే ట్యాంకుకు ఎలాంటి ఆలనా పాలన లేక పోవడంతో నేడు ఈ ట్యాంకు కూలేందుకు ఇప్పుడా .. అప్పుడా అనే స్థితిలో ట్యాంకు చేరడంతో ఆ ట్యాంకు పక్కన ఉన్న ప్రజలంతా బిక్కు బిక్కు మంటూ భయం నీడలో మగ్గుతున్నారు. ఈ విషయంపై ప్రజలు స్థానిక ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల దృష్టికి తీసుకుపోయ్యారు. అధికారుల దృష్టికి తీసుకుపోయిన శిథిలావస్థకు చేరిన టా ్యంకు నిర్మాణాలకు అవసరమయ్యే నిధులు మంజూరు చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కేవలం అధికారులు ట్యాంకు శిథిలావస్థకు చేరుకోవడంతో వీటి నుంచి ప్రజలకు ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఉన్నాయన్న విషయంపై గత ఆరు నెలల కిందటే ట్యాంకుకు నీటి సరఫరాను ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు నిలుపుదల చేసి చేతులు దులుపుకున్నారు. అప్పటి నుంచి అధికారులు ప్రజలకు హంద్రీ నది నుంచి నేరుగా తాగు నీటి అందిస్తూన్నారు. అయితే అధికారులు చేతులు దులుపుకునే చర్యలు తీసుకున్నారు తప్ప ట్యాంకు నిర్మాణం కోసం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని వర్కూరు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ నడిఒడ్డున టా ్యంకు ఉండటంతో ఈ టా ్యంకు కూలితే ప్రజలకు ప్రాణ నష్టంతో పాటు ఆస్తి నష్టం కూడా వాటిల్లే పరిస్థితులు ఉన్నాయని ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలకు గురౌతున్నారు. ఈ విషయంపై కోడుమూరు ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదని ప్రజలు వాపోతున్నారు. ట్యాంకు నిర్మాణాలు చేయక పోయినా కనీసం శిథిలావస్థకు చేరిన టా ్యంకును కూల్చేందుకు అవసరమయ్యే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విత్తనాలు విక్రయిస్తే బిల్లు ఖచ్చితంగా వేయాలి

కోవెలకుంట్ల,మే 15,ప్రభాతవార్త : విత్తన దుఖాణాలు రైతులు విత్తనాలు విక్రయిస్తే ఖచ్చితంగా బిల్లు ఇవ్వాలని ఎఒ నిరంజన్ చెప్పారు. సోమవారము పట్టణంలోని విత్తన కేంద్రాలను అయన తనికీ చేశారు ఈసందర్భముగా దుఖాణందారులతో మాట్లాడుతూ విత్తనాలు అమ్మితే వెంటనే సంబందిత రైతులకు బిల్లు ఖచ్చింగా వేసి ఇవ్వాలని చెప్పారు. అలాగే గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. అలాగే రైతులు డీలరు వద్ద కొన్న విత్తనాల బిల్లును భద్రంగా ఉంచుకోవాలని చెప్పారు.

వైసిపి సీనియర్‌నాయకుడు మృతి యంయల్ఎ సంతాపము

కోవెలకుంట్ల,మే 15,ప్రభాతవార్త : పట్టణ వైసిపి నాయకుడు ఎత్తపు వెంకటసుబ్బారెడ్డి తల్లి వెంకటలక్ష్మమ్మ (84) అనారోగ్యముతో సోమవారము మృతి చెందగా యంయల్ఎ కాటసాని రామిరెడ్డి మృతి సంతాపము తెలిపారు.పట్టణంలోని సంతపేటకు చెందిన వెంకటసుబ్బారెడ్డి తల్లి అనారోగ్యముతో మృతి చెందిన విషయం తెలియగనే పట్టణ ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి తో కలిసి వచ్చి అమె మృతదేవమానికి నివాల్లు అర్పించారు.

యువగళం వంద రోజుల పండగ వేడుకలు

ల్లగూడూరు , మే 15, ప్రభాతవార్త : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చేపట్టి నేటితో వంద రోజులను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సోమవారం గూడూరులో కర్నూలు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చరణ్ కుమార్ ఆధ్వర్యంలో వంద రోజుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో చరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం అయ్యిందన్నారు. యువగళంతో టీడీపీ బలోపేతం అయ్యిందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుమలరెడ్డి, చిన్న బతకన్న,నాయుడు,మూలగేరి లక్ష్మన్న,వడ్డే నగేష్,ఉప్పరి లక్ష్మన్న,రాజు,వై. నాగరాజు, మధు,పెద్ద రంగడు తదితరులు పాల్గొన్నారు.

మఠం బ్రదర్స్‌పై దాడి కేసు కొట్టివేసిన కోర్టు..

కోసిగి, మే 15, ప్రభాతవార్త : కోసిగి మండల వైకాపా యువ నాయకులు మఠం బ్రదర్స్‌గా పిలువబడుతున్న మఠం మహాంతేష్‌స్వామి, మఠం జగదీష్‌స్వామి లపై నమోదైన దాడి కేసును ఆదోని కోర్టు న్యాయమూర్తి సోమవారం కోట్టివేసింది..గత 2019వ సంవత్సరంలో రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించిన వైఎస్సార్‌సీపీ పార్టీ జయోత్సవ వేడుకల్లో భాగంగా సంబరాలు చేసుకుంటున్న తరుణంలో టిడిపివర్గాలపై మఠం బ్రదర్స్, వారి అనుచరులు దాడి చేసారనే అభియోగంపై జరిగిన దాడి కేసుకు సంబందించి మఠం బ్రదర్స్‌పై అప్పట్లో క్రైం నెం. 136/2019 కింద కేసు నమోదైయింది..కాగా ఈ కేసుకు సంబందించి పలుమార్లు కోర్టులో వాదోపవాదాలు జరిగాయి.. అయితే దాడికి సంబందించి బాదితుడు సరైన సాక్ష్యాధారాలు రుజువు కాకపోవడంతో కోర్టు మఠం బ్రదర్స్‌పై నమోదైన దాడి కేసును కొట్టివేసినట్లు పోలీసులు తెలిపారు..

ఎమ్మెల్యేను నిలదీసిన మహిళలు

- తాగునీటి సమస్యను పరిష్కరిస్తే ఓటు వేస్తాం

పత్తికొండ,మే15,ప్రభాతవార్త: పత్తికొండ మండలంలోని హోసూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెలే ్య శ్రీదేవిని ఆ గ్రామ మహిళలు తాగునీటి సమస్యను పరిష్కరించాలని నిలదీశారు.సోమవారం ఎమ్మెల్యే శ్రీదేవి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని హోసూరు గ్రామంలోని వీరభద్రస్వామి ఆలయం దగ్గర,పక్కిరప్ప కట్ట వీధుల్లో నిర్వహిస్తుండగా ఆ వీధుల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని మహిళలు శ్రీలత, రామేశ్వరమ్మలు తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను నిలదీశారు.కాని ఎమ్మెల్యే వారికి సమాధానం చెప్పకుండానే చిరు నవ్వి ముందుకు సాగారు.అక్కడి సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విష్ణువర్ధన్‌రెడ్డిని పిలిపించి ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమ్మఒడి,వసతి దీవెన,రైతుభరోసా,వైఎస్సార్ చేయూత వంటి పథకాలను అర్హులైన పేదలకు అందిస్తుందని గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో పార్థసారథి,ఏపీవో వెంకటేశ్వర్లు,వ్యవసాయ విస్తరణాధికారి రియాజ్ బాషా,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ఎంపిపి నారాయణదాస్, శ్రీనివాసులు, శ్రీరంగడు, రామచంద్ర, మోహన్ కృష్ణ,కారం నాగరాజు,నాగప్ప,మధుసూదన్‌రెడ్డి,మల్లికార్జునరెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

బోటు బోల్తా ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

బనగానపల్లెరూరల్,మే15,ప్రభాతవార్త: అవుకు రిజర్వాయర్‌లో బోటు బోల్తాపడిన సంఘటన తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు.సోమవారం బనగానపల్లె ఆసుపత్రిలో సాజిద భౌతికకాయానికి బీసీ రాజారెడ్డి నివాళులర్పించారు.బాధిత కుటుంబ పెద్ద స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ రసూల్‌ను పరామర్శించి ప్రమాద సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో రసూల్ కుటుంబ సభ్యలైన ముగ్గురు మృతి చెందడం అత్యంత బాధాకరమని ధైర్యంగా ఉండి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పాలని బీసీ రాజారెడ్డి రసూల్‌కు సూచించారు.

ఇంటి ముందుకే వైద్యసేవలు

అవుకు,మే15,ప్రభాతవార్త: అవుకు మండలంలోని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కునుకుంట్ల గ్రామంలో కుటుంబ డాక్టర్ వైద్యవిధానం ఫ్యామిలీ డాక్టర్ పోగ్రామ్ డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్య ంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ఇంటి ముందుకే వైద్యసేవలు వచ్చాయని ప్రతి గ్రామంలో ఉన్నటువంటి రక ్తపోటు,డయాబెటిస్, క్యాన్సర్, గుండెకు సంబంధించిన వ్యాధులు,గర్భిణీ స్త్రీలు,బాలింతలకు,చిన్నపిల్లలకు మరియు బెడ్ పై ఉన్నటువంటి పేషెంట్లకు చికిత్స అందించడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ప్రజలందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 85మంది సాధారణ వ్యాధిగ్రస్తులకు,14మంది గర్భిణీ స్త్రీలకు,3 బాలింతలకు,18మంది రక్తపోటు ఉన్నవారికి మరియు బెడ్ పై ఉన్నవారికి చికిత్స అందించడం జరిగిందని అదే విధంగా కునుకుంట్ల గ్రామంలో టీబీ వ్యాధిగ్రస్తులను నిశ్చయమిత్ర కింద వైద్యాధికారి దత్తత తీసుకుని వారికి కావాల్సిన ఆహార పదార్థాలను అందించడం జరిగిందని ఆయన తెలియజేశారు.అదే విధంగా హెల్త్‌సూపర్‌వైజర్ కమల్‌సాహెబ్ మాట్లాడుతూ ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలు అయినటువంటి ఫ్యామిలీ డాక్టర్ వైద్యావిధానాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సుజాత,ఆశావర్కర్లు మరియు 104 సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు పరిశుభ్రత వస్తువులు పంపిణి..

కోసిగి, మే 15, ప్రభాతవార్త : పంచాయతీ పరిధిలో వివిధ వాడల్లో మురికి పనులు చేస్తున్న పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన సబ్బులు, కొబ్బెరనూనెలతో పలు వస్తువులను పంపిణీ చేసారు.. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ ఆధ్వర్యంలో వారి తరుపున సీనియర్ నాయకులు మాణిక్యరాజు, యువ నాయకులు సంజిపోగు రాజేష్‌లు కార్మికులకు ఈ వస్తువులను పంపిణీ చేసారు.. మురికి పనులు చేసి చేతులను, బట్టలను శుభ్రంగా ఉంచుకోవాలని, నిత్యం పరిశుభ్రత పాటించాలని కార్మికులను కోరారు..గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కార్మికులు నిత్యం కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

పర్యావరణహిత జీవనశైలి ద్వారా పర్యావరణాన్ని రక్షించుకుందాం

బనగానపల్లె,మే15,ప్రభాతవార్త: అటవీశాఖ వారి ఆధ్వర్యంలో డీఎఫ్‌వో వినీత్‌కుమార్ ఐఎఫ్ఎస్ నంద్యాల జిల్లా అటవీశాఖ అధికారి ఆదేశాల మేరకు మరియు బనగానపల్లె ఎఫ్ఆర్‌వో ఉత్తర్వుల మేరకు పర్యావరణహిత జీవనశైలి కార్యక్రమం బనగానపల్లె పట్టణంలో నిర్వహించడం జరిగింది.పర్యావరణహిత జీవనశైలిలో భాగంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. బనగానపల్లె ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దగ్గర బనగానపల్లె ప్రజలకు పర్యావరణాన్ని కాపాడుకుని జీవనశైలి విధానాలను ప్రతిఒక్కరు పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అందులో భాగంగా ప్రజలు తమ ఇళ్ల దగ్గర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు తడి,పొడి చెత్తను సరైన పద్ధతిలో నిర్వహించుకోవాలని ఇళ్ల దగ్గర మరియు పరిసర ప్రాంతాల్లో మొక్కలు పెంచుకుని పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ మరియు పరిసర ప్రాంతాన్ని శుభ్రం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె డీఆర్‌వో ఎన్.హైమావతి,జేఏబార్ చౌటి,ఎఫ్‌బీవో కె.షాహిన్‌షావలి మురియు ఎఫ్‌బీవో సురేంద్రనాయుడు పాల్గొన్నారు.

నారా లోకేష్ యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి...

- కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్న టీడీపీ నాయకులు

కౌతాళం, మే15, ప్రభాతవార్త ; టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మండలంలోని గోతుల దొడ్డిలో సీనియర్ టీడీపీ నాయకులు ఉలిగయ్య నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార బలంతో వైకాపా ఎన్ని అడ్డంకులు సృష్టించాలని ప్రయత్నం చేసినా ఏమాత్రం జంకకుండా తనదైన శైలిలో అ ధికార పార్టీ ఎమ్మెల్యేలకు చురకలు అంటిస్తూ అడ్డుపడిన వారికి అదిరిపోయే వార్నింగ్‌లు ఇస్తూ టీడీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ నారా లోకేష్ యువగళం కార్యక్రమంలో ముందుకెళ్లాడన్నారు. అన్నివర్గాల అభిప్రాయాలు సేకరిస్తూ అలుపు లేకుండా రాష్ట్ర భవిష్యత్ కోసం వేలాది మంది పసుపు సైనికుల మధ్య నారా లోకేష్ కొనసాగిస్తున్న యువగళం పాదయాత్ర సోమవారంతో విజయవంతంగా వంద రోజులు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఓ మైలురాయిగా నిలుస్తుందన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజలు చైతన్యవంతులై ఈ అరాచకపాలనకు చరమగీతం పాడి, వైకాపా ప్రభుత్వానికి ముగింపు పలకడం ఖాయమన్నారు. రాష్ట్రానికి మరలా మంచి రోజులు రావాలని ఆశిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామ నాయకులు త్రిమూర్తులు, నాగేశ్వరరావు, కురువ నగేష్, లక్కే గోవిందు, గోవిందరాజు, సోమేష్, యంకోబా, రోహిత్, శశి, దుర్గప్రసాద్, నాగరాజు, శెట్టి ప్రకాష్, మణికంఠ, రఘు, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

నేడు ఇంటర్‌పరీక్షలపై కలేక్టరేట్‌లో ప్రత్యేక సమావేశం

నంద్యాల విద్య, మే 15, ప్రభాతవార్తః ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలో ఈనెల 24 నుంచి జూన్ 1వ తేది వరకు నిర్వహించే ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ కోసం జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో ప్రతే ్యక సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు ఇంటర్ విద్యాశాఖ ఆర్ఐఒ ఎస్‌విఎస్ గురువయ్యశెట్టి తెలిపారు. సమావేశానికి ఎస్పీ, మున్సిపల్ కమిషనరు, డిఆర్వో, డిఇఒ, లేబర్ డిప్యూటి కమిషనరు, ఎపీఎస్ఆర్‌టిసి ఆర్ఎం, సిఇఒ జిల్లా పరిషత్, ఐఅండ్ పిఆర్ డిప్యూటి డైరెక్టరు, డిఎంఅండ్‌హెచ్ఒ, పోస్టల్ సూపరింటెండెంట్, విద్యుత్‌శాఖ ఇంజనీరు.జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషన్ అధికారి సమావేశానికి హాజరుకావాలని ఆయన సూచించారు. ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు విద్యార్థులకు అనువైన సౌకర్యాలు కల్పించేందుకు ఇంటర్ థియరీ పరీక్షల సెంటర్లలలో అన్ని సౌకర్యాలు వుండేందుకు విద్యుత్ నిరంతరం ఉండేందుకు అధికారులతో సమావేశాన్ని ఏరా ్పటు చేశామని తెలిపారు. సమావేశానికి అధికారులందరు హాజరు కావాలన్నారు.

ట్రైసైకిల్ పంపిణీ

చాగలమర్రి,మే15,ప్రభాతవార్త: చాగలమ ర్రి పట్టణంలోని చిన్న మకానం వీధికి చెందిన వికలాంగుడైన పాపోడుకు బాబులాల్ యువసేన సభ్యులు ఉచితంగా ట్రైసైకిల్‌ను పంపిణీ చేశారు.ఈ ట్రైసైకిల్‌ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్ అందజేశారు.దీని ఖరీదు రూ.10,500అని బాబులాల్ యువసేన సభ్యులు తెలియజేశారు.అలాగే రూ.1000 నగదును కూడా అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,వైసీపీ నాయకులు ముల్లా చక్రంబీడీ షబ్బీర్,ముల్లా ఖాదర్ బాషా,అబ్దుల్లా,ముల్లా ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మహానంది, మే 15, ప్రభాతవార్తః మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులుస్వాధీనం చేసుకున్నారు. ఉన్నతాధికారుల అదేశాల మేరకు విశ్వసనీయ సమాచారం మేరకు అక్రమంగా తరలిస్తున్న బియ్యం లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న జమ్ములమడుకు చెందిన ఉశేన్‌బాష, మద్దిలేటిలను పట్టుకున్నారు. ఏపీ02 టివి0018 లారీనీ స్వాదీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. లారీలో సుమారు 220 బస్తాల బియ్యాన్ని సుమారుగా 10 వేల కేజిల బియ్యం ఉన్నట్లు అంచనా వేశారు. ఇందుక సహకరించిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

స్పందన అర్జీలు రీ ఓపన్ కాకుండా చూసుకోవాలి

వెల్దుర్తి,మే15,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే స్పందన అర్జీలు రీ ఓపన్ కాకుండా చూసుకోవాలని జిల్లాకలెక్టర్ సృజన అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వీడియోకాన్ఫరెన్స్‌లో మండల అధికారులు హాజరయ్యారు.జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయి,గ్రామస్థాయిలోనే సమస్యలను పరిష్కరిస్తే ప్రజలు ఇబ్బందులు పడుతూ జిల్లాకేంద్రానికి రావాల్సిన అవసరం ఉండదని సూచించారు.ఇలాంటి పునరావృతం కాకూడదని అధికారులకు సూచించారు.సచివాలయాల్లో ప్రజల నుంచి వచ్చే స్పందన అర్జీలను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు.ముఖ్యంగా హౌసింగ్‌శాఖ ద్వార లబ్దిదారులకు అవగాహన కల్పించి ఇళ్ల నిర్

ఎంట్రన్స్ పరీక్షలకు హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోండి

పత్తికొండ,మే 15,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థచే నిర్వహించబడు ఈ నెల 20వ తేదీన జరగబోయే ఎంట్రన్స్ పరీక్షలకు హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని ఏపి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఓఎన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రాలు అయినటువంటి కర్నూలు మరియు నంద్యాల జిల్లా పరీక్షకు హాజరైన విద్యార్థులు తమ పరీక్ష కేంద్రాలకు ఒక గంట ముందు చేరుకోవాలన్నారు. బ్లాక్ ఇంక్ బాల్ పాయింట్ పెన్ మరియు హెచ్‌పి పెన్సిల్ తెచ్చుకోవాలని చెప్పారు. మొబైల్ ఫోన్,క్యాలిక్యులేటర్లు అనుమతించబడవని ప్రిన్సిపల్ తెలిపారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించబడదని ఆయన తెలిపారు.

'యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి-బీసీ'

కొలిమిగుండ్ల, మే 15, ప్రభాతవార్త్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈనెల 19న బనగానపల్లె నియోజకవర్గంలో ప్రవేశించనున్నందున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాదయాత్రను విజయవంతం చేయాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి పెర్కొన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో యువగళం పాదయాత్రపై సమావేశం నిర్వహించారు. బనగానపల్లెలో పాద యాత్ర రూట్ మ్యాప్‌పై కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల రామేశ్వరరెడ్డి, విఆర్.లక్ష్మీరెడ్డి, కామిని బాస్క రరెడ్డి, క్రిష్ణరంగారెడ్డి, హుశేన్‌రెడ్డి, నంద్యాల ప్రసాదు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మ నీరజారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తా

దేవనకొండ,మే 15,ప్రభాతవార్త : మా అమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి వైసిపి పార్టీలో చేరానని వచ్చే ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని పాటిల్ హిమవర్షరెడ్డి పేర్కొన్నారు. సోమవారం తెర్నేకల్ గ్రామంలోని ఆమె స్వగృహంలో అభిమానులు,మద్దతుదారులతో ఆత్మీయ సమావేశం భర్త చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన లో మా అమ్మ ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పలు అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజల సంక్షేమానికి అహర్నిషలు కృషి చేసిందన్నారు. అభిమానులు,మద్దతుదారులతో చర్చించి ప్రణాళిక బద్ధంగా రాజకీయాల్లో ముందుకెళ్లి త్వరలో పాదయాత్రలు సైతం నియోజకవర్గంలో చేపడతామన్నారు. ప్రత్యక్ష రాజకీయాల ద్వారా ప్రజల బాగోగులను చూడడానికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా విలేకర్లు మాట్లాడుతూ వైసిపి పార్టీ నుండి టికెట్ రాకపోతే భవిష్యత్తు ప్రణాళిక ఏమని ప్రశ్నించగా వైసిపి నుండి ఆలూరు టికెట్టు రాకపోతే పత్తికొండ నుండి పోటీ చేస్తానని అవసరమైతే ఇండిపెండెంట్‌గా కూడా ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ షేక్ నజీర్,తెర్నేకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్,ఆలూరు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి అభిమానులు,మద్దతుదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యువగళంతో వైసిపిలో వణుకు

ఆదోని రూరల్,మే 15,ప్రభాతవార్త : యువగళంతో వైసిపిలో వణుకు పుట్టిందని మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్లు మదిరె భాస్కర్‌రెడ్డి,టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ,మాన్వి దేవేంద్రప్ప,ఎల్ఎల్సి మాజీ చైర్మన్ బసాపురం రామస్వామి,ముస్లిం మైనార్టీ పట్టణ నాయకుడు సౌదీరవూఫ్‌లు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం పట్టణంలోని సిటీ బస్ కాంపౌండ్ కార్యాలయంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాధారణ చూసి వైసిపిలో వణుకు పుట్టిందన్నారు. అరాచాకాలపై ప్రజలు విసుగు చెందారని వైసిపిని ప్రజలే తరిమికొడతారని తెలిపారు. కార్యకర్తలకు తమ కుటుంబం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వడ్డెమాన్ గోపాల్,సోమశేఖర్‌రెడ్డి,నారాయణపురం శేక్షావలి,రాముడు,మల్లేష్,శివయ్య స్వామి,పరుశ రాముడు, భరత్ శ్రీనివాస్,తిక్కన్న,కొండాపురం శ్రీనివాస్,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్లాట్లు వేయాలంటే పంచాయతీ అనుమతి తప్పనిసరి

:- సర్పంచ్ చలవాది రంగమ్మ

హోళగుంద,మే 15,ప్రభాతవార్త జ ప్లాట్లు వేయాలంటే పంచాయతీ అనుమతి తప్పనిసరి అని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ,ఉప సర్పంచ్ మీనాక్షమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ హోళగుంద గ్రామ పంచాయతీ పరిధిలో కొంతమంది రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులు పంచాయతీ అనుమతి లేకుండ విచ్చలవిడిగా ప్లాట్లు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎకరా,రెండెకరాలు రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులు గ్రామ పంచాయతీకి ఎలాంటి అనుమతి లేకుండ ఒక్క రూపాయి కూడా చెల్లించకుండ ప్లాట్లు వేయడంతో గ్రామ పంచాయతీ ఆదాయానికి గండికొడుతున్నారని మండిపడ్డారు. గత కొన్ని రోజుల నుండి ప్లాట్లు వేసుకుని ఇళ్లు కట్టుకున్న తర్వాత నీటి సదుపాయం, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ప్రజలు పంచాయతీ కార్యాలయానికి వచ్చి కోరుతున్నారన్నారు. అయితే ఎటువంటి పంచాయతీ అనుమతి లేకుండ ఇంటి నిర్మాణాలు చేపడితే వీధిలైట్లు,డ్రైనేజీ,నీటి సదుపాయం కల్పించమని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డాక్యుమెంట్లు,ఎస్టిమెంట్లు కూడా ఉంటాయన్నారు. ప్లాట్లు అమ్మిన వ్యక్తి కచ్చితంగా పంచాయతీ కార్యాలయానికి వచ్చి పంచాయతీ అనుమతి తీసుకుని అమ్మడం,కొనడం చేయాలన్నారు. ఇప్పటివరకు వెంచర్లు,ప్లాట్లు వేసినా ఏ ఒక్కరు కూడా పంచాయతీ అనుమతి తీసుకోలేదన్నారు. అయితే ఇప్పటి నుండి ప్లాట్లు అమ్మిన వ్యక్తి పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

పగిడ్యాల గ్రంథాలయంలో వేసవి శిభిరం

పగిడ్యాల, మే 15,ప్రభాతవార్త : మండల కేంద్రమైన పగిడ్యాలలోని గ్రంథాలయంలో ఈ నెల 8వతేదీ నుండి ప్రతిరోజు వేసవి విజ్ఞాన శిభిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ తెలిపారు. సోమవారం విద్యార్థులకు ఆంగ్లము గ్రామర్ బోదించారు. అనంతరం విద్యార్థులు క్యారమ్స్,చెస్, క్రికెట్ అటలు ఆడుకొన్నారు. గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మమాట్లాడుతూ గ్రామంలోని 5సంవత్సరముల నుండి 15వంత్సరపు విద్యార్థులు ఈ వేసవి శిభిరంలో ప్రతిరోజు ఉదయం 8గంటల నుండి 10 గంటల వరకు పుస్తకపఠనం,10 గంటలనుంచడి 10.10గంటలవరకు విరామం, 10.10 నుండి 11గంటలవరకు కథ చెప్పండి కార్యక్రమం, 11గంటల నుండి 12 గంటల వరకు స్పోకన్ ఇంగ్లీషు,చిత్రలేఖనము, పెంటింగ్,సంగీతం, నాట్యం, ప్రసంగాలపై శిక్షణ చెస్, క్యారమ్స్, మ్యూజికల్ చైర్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి కె. మద్దమ్మ కోరారు.

ఆకట్టుకున్న బండలాగుడు పోటీలు

తుగ్గలి,మే 15,ప్రభాతవార్త : మండల పరిధిలోని పగడిరాయి గ్రామంలో శ్రీ హనుమాన్ జయంతి మహోత్సవం సందర్భంగా హనుమాన్ రథోత్సవం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగానే సోమవారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గ్రామ పెద్దలు రాష్ట్రస్థాయి దేశీయ జాతి ఎద్దులతో బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ పోటీలను వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథ్‌రెడ్డి,ఎంపిపి గౌరవ సలహాదారుడు రంగన్న,సర్పంచ్ గౌరవ సలహాదారుడు హనుమంతులు ఈ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో 9జతల ఎద్దులతో పోటీదారులు పాల్గొన్నారు. పోటీలను చూసేందుకు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు. ఈ పోటీల్లో మొదటి విజేతకు రూ.25వేలు వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథ్‌రెడ్డి చేతుల మీదుగా చిన్న కుళ్లాయప్ప దాబాల గ్రామం,2వ విజేతకు రూ.20వేలు ఎంపిపి గౌరవ సలహాదారుడు రంగన్న చేతుల మీదుగా కడియాల మహీత్ రంగారెడ్డి ఆత్మకూరు,3వ విజేతకు రూ.15వేలు సర్పంచ్ గౌరవ సలహాదారుడు హనుమంతు చేతుల మీదుగా బుట్ట భీమశంకర్ యాదవ్ గుడేకల్లు,4వ విజేతకు రూ.10వేలు కాయల రంగయ్య చేతుల మీదుగా పోలన్న సిద్దలంపురం,5వ విజేతకు రూ.7,016లు ఇనుపరాళ్ల లాలూ స్వామి చేతుల మీదుగా మల్లికార్జున యాగనపల్లి గ్రామం గుత్తి మండలం,6వ విజేతకు రూ.5,016లు వడ్ల ఆచారి చేతుల మీదుగా ఏకాశి చెన్నారెడ్డిలకు బహుమతులను అందచేయడం జరిగిందని తెలిపారు.

జగనన్న పాలనలో అందరికి సంక్షేమం

కర్నూలు మున్సిపల్, మే 15, ప్రభాతవార్తః సంక్షేమ ఫలాలు ఇస్తు పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ వార్డు ఇంచార్జీ ఫైరోజ్‌కు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా గడప గడపకు మన ప్రభుత్వకార్యక్రమం అమలుచేస్తున్నారని ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని రెండవ వార్డు 5వ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం కొనసాగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా బలహీనవర్గాల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం కృషిచేస్తుందని పేర్కొన్నారు. మన ప్రభుత్వాన్ని, జగనన్న ఆశ్వీరదించాలని ప్రజలను కోరారు. వీధిలో వున్న డ్రైనేజి, మురికికాల్వల్లో మురుగు సమస్యను ఎమ్మెల్యే దృష్టించి తెచ్చారు. ఎమ్మెల్యే స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో వార్డు ఇంచార్జీ జిల్లా వక్ఫ్‌బోర్డు మెంబర్ ఫైరోజ్, వైసీపీ నాయకులు చాంద్‌బాష, అనురాధ, రవిప్రకాష్, వుశేన్, వెంకట్, సాహేబ్, ఇక్బాల్, యుసుఫ్, సురేష్, శ్రీరాములు గోకారి, ఎఈ మధన్‌మోహన్, నాగరాజు, జగదీష్ సచివాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్పందనలో హౌసింగ్ బిల్లు అందలేని ఫిర్యాదు

ఉయ్యలవాడ, మే 15, ప్రభాతవార్తః ఉయ్యలవాడ మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా నర్సిపల్లె గ్రామానికి చెందిన సుబ్బయ్య అనే వ్యక్తి హౌసింగ్ పూర్తి అయిందని ఇందుకు ప్రభుత్వం రూ.1.80 లక్షలు రావాల్సి వుండగా, రూ.1.10 లక్షలు వచ్చిందని ఇంకా రూ.70 వేలు రావాల్సింది ఉందని అధికారులకు అర్జీ సమర్పించుకున్నారు. దీనిపై అధికారులు బిల్లు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఉమా మహేశ్వర్‌రావు, ఆర్ఐ తులసీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్నాం

: వైసిపి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి

సౌళహళ్ళి(మంత్రాలయం),మే 15,ప్రభాతవార్త: మంత్రాలయం నియోజకవర్గంలోని ప్రజలకు పార్టీలకతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని సౌళహళ్ళి గ్రామంలో ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రదీప్‌రెడ్డి గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు.గ్రామ ప్రజలు తమ దృష్టికి తెలిపిన సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉరుకుందు ఈరన్నస్వామి ట్రస్టుబోర్డు సభ్యులు లక్ష్మిరెడ్డి,సర్పంచ్ రాధ,ఎంపిటిసి ఈరన్న,సాయినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో కరెంటు కోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఆదోని రూరల్,మే 15,ప్రభాతవార్త : వేసవిలో కరెంటు కోతతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంఠప్ప అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో రోజురోజుకు ఎంత తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. ఈ వేడికి ఇంటికి వెళ్లి సేద తీర్చుకుందామనుకుంటే కరెంటు కోత తప్పడం లేదని, విద్యుత్ శాఖ వారు ఇన్ని గంటలు కరెంటు తీస్తామని ప్రజలకు ముందుగా తెలపాలని ఆయన కోరారు. అలాగే కరెంటు కోతతో వ్యాపారస్తులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కావున విద్యుత్ శాఖ వారు ఏ టైంలో ఎన్ని గంటలు విద్యుత్ కోత ఉంటుందో ప్రజలకు ముందుగా తెలిపాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో డిఈ కార్యాలయం ముందు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ దిలీప్‌దోకా, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతిరావు,పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సాయినాథ్,యూత్ కాంగ్రెస్ దేవిశెట్టి వీరేష ,ఐఎన్‌టియుసి ఇర్ఫాన పాల్గొన్నారు.

లక్ష్మాపురం అంచవద్ద ఉన్న ఎల్లమ్మఅలయంవద్ద బోరుమరమ్మత్తులు

- ప్రభాతవార్తకు స్పందన

పగిడ్యాల, మే 15,ప్రభాతవార్త : పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్దఉన్న ఎల్లమ్మ ఆలయం వద్ద చేతిపంపు (బోరు) పనిచేయకపోవడంతో బాటసారులు, ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులకు గురయ్యారు." లక్ష్మాపురం ఎల్లమ్మగుడివద్ద 6 నెలలుగా నిరుపయోగంగా ఉన్న బోర్ " అన్న శీర్షికన జాతీయ దినపత్రిక ఈనెల 8వతేదీన వార్తకు స్పందించి 15వతేదీన మండల విస్తరణాధికారి పుల్లయ్య సూచనలమేరకు గ్రామ సర్పంచ్ సిరిగిరి సుజాతమ్మ బోరు మరమ్మత్తులు చేపట్టారు. దీంతో బాటసారులు రైతులు కూలీలు భక్తులు బోరుమత్తులు చేపట్టడంతో కృతజ్ఞతలు తెలిపారు.

వైకాపాకు ప్రజలే గుణపాఠం చెబుతారు

:- టిడిపి తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు ఈరమ్మ

తుగ్గలి,మే 15,ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో వైకాపా పార్టికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని టిడిపి తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు ఈరమ్మ పేర్కొన్నారు. సోమవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేస్తున్న పాదయాత్రకు ఎన్ని ఆటుపోట్లు ఎదురైనప్పటికీ దిగ్విజయంగా 100రోజులు పూర్తయిన సందర్భంగా నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు,ఎం అగ్రహారం,పెద్దహుల్తి,చిన్నహుల్తి గ్రామాల మీదుగా తలపెట్టిన పాదయాత్రకు ఆమె కార్యకర్తలతో కలిసి తరలివెళ్లడం జరిగిందని తెలిపారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల నుండి టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజలపై బాదుడే..బాదుడు..దంచుడే..దంచుడు..అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆమె ఎద్దేవ చేశారు. పెరిగిన ఆర్టీసి,విద్యుత్ చార్జీలు,నిత్యావసర సరుకుల ధరల పెంపుతో పాటు చెత్త,ఇంటి పన్ను తదితర పేర్లతో ధరలను పెంచి రాష్ట్రాన్ని రావణకాష్ఠం చేస్తూ పేదప్రజల నుండి లక్షలు దోచుకుంటుందని ఆరోపించారు. ధరల పెరుగుదలతో వైసిపి ప్రభుత్వ పాలనలో సామాన్యులు బ్రతికే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర భావితరాల భవిష్యత్తును కాపాడాలంటే రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రోజురోజుకు టిడిపి పార్టీ ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసిపి నేతలలో ఓటమి గుబులు మొదలైందన్నారు. వచ్చే ఎన్నికల్లో తాము ఓడిపోతామని తెలిసి అధికార పార్టీ నేతలు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును,పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబును ఇష్టానుసారంగా విమర్శిస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయఢంకా మోగిస్తోందని ఆమె జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నుండి వచ్చిన టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

హాలహర్వి,మే 15,ప్రభాతవార్త : మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ మల్లికార్జునస్వామి అన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతి సోమవారం రెవెన్యూ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలేవైన ఉంటే అర్జీ సమర్పిస్తే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లోని అన్ని శాఖల అధికారులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి మల్లికార్జున,డిప్యూటీ తహశీల్దార్ బ్రహ్మయ్య,ఏఓ శివశంకర్,పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చంద్రవతి,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు తక్షణమే విడుదల చేయాలి : టిఎన్ఎస్ఎఫ్ వినతి

కర్నూలు న్యూసిటి, మే 15, ప్రభాతవార్తః విద్యాదీవెనలో భాగంగా ప్రభుత్వం ఇప్పటిదాక పెండింగ్‌లో ఉన్న బకాయిలను ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతున్నారని గత ప్రభుత్వ హయాంలో దాదాపు 16లక్షల మందికి ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని నాడు అందజేస్తే నేడు దానిని 9 లక్షల మందికి మాత్రమే ఇస్తు దాదాపు 7 లక్షల మందికి కోత విధిస్తు కూడ నేడు విద్యాదీవెన, వసతి దీవెన నిధులు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని టిఎన్ఎస్ఎఫ్ వారు విమర్శించారు. 2021-22, 2022-23 విద్యాసంవత్సరానికి విద్యార్థులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. విద్యార్థుల తల్లి ఖాతాలో వేస్తాన్న విద్యాదీవెన వసతి దీవెన బకాయిలు జమచేయకపోవడం వల్ల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. విద్యార్థులకు వారు కష్టపడిచదివించిన చదువుకు సర్టిఫికెట్ లేకపోతే వారు పడ్డ స్వయ ప్రయాస అని కూడ నిరారకం అవుతుందన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురిచేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిందిగా కలెక్టరుకు విన్నవించుకున్నారు.

ఎస్‌సి,ఎస్‌టి కేసును విచారించిన డిఎస్‌పి

రచ్చుమర్రి(మంత్రాలయం),మే 15,ప్రభాతవార్త: మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన జడ్‌పిటిసి తనయుడు బోయ రోగప్పపై నమోదయిన ఎస్‌సి,ఎస్‌టి కేసును ఎస్‌సి,ఎస్‌టి సెల్ డిఎస్‌పి యుగంధర్‌బాబు సోమవారం విచారణ చేపట్టారు.గ్రామానికి చెందిన ఎస్‌సిల(మాలలు)కు అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు గ్రామ ఎస్‌సిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రోగప్పపై ఎస్‌సి,ఎస్‌టి కేసు నమోదు చేశారు.ఇందులో భాగంగా గ్రామంలో డిఎస్‌పి విచారణ చేసినట్లు తెలిసింది.సుమారు 60 మందిని డిఎస్‌పి విచారణ చేసినట్లు సమాచారం.బాధితులు ఇచ్చిన సమాచారం మేరకు సదరు వ్యక్తిపై తగిన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి తెలిపినట్లు సమాచారం.

పగిడ్యాలమోడల్‌స్కూల్‌లోజెవికిట్స్ క్వాలిటీని పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి

పగిడ్యాల, మే 15,ప్రభాతవార్త : మండల కేంద్రమైన పగిడ్యాల మోడల్‌స్కూల్ నందు జెవికిట్స్ 1నుంచి 10వతరగతి వరకు బాలబాలికల యూనిఫామ్ కొలతలు సోమవారం క్వాలిటీ చెక్ చేయడం జరిగిందనీ మండల విధ్యాశాఖ అధికారి సుభాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాసులు, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సుజన, సిఆర్‌పి, విబికెలు పాల్గొన్నారు.

మండలానికి 7514 పాఠ్యపుస్తకాలు సిద్ధం

ఉయ్యలవాడ, మే 15, ప్రభాతవార్తః ఉయ్యలవాడ మండలంలోని ఎంఇఓ ఆఫీసులో మండలంలోని అన్ని స్కూల్స్‌కు కావాల్సిన పుస్తకాలు 7514 పాఠ్యపుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని వీటిని త్వరలో మండలంలోని అయా స్కూల్స్‌కు పంపిణి చేస్తామని ఇంచార్జీ ఎంఇఓ అనురాధ తెలిపారు.

ఫీజులను నియంత్రించండి

కర్నూలు విద్య, మే 15, ప్రభాతవార్తః జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యందు విచ్చలవడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి రాజేష్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు, సోమవారం జిల్లా కలెక్టరుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు యాజమాన్యలు ముందస్తుగా అడ్మిషన్లు నిర్వహిస్తు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తు విచ్చలవిడిగా అడ్మిషన్లు చేసుకుంటున్నారన్నారు. అలాగే ఫీజులు సైతం లక్షల రూపాయలు వసూలుచేస్తున్నారన్నారు. అడ్మిషన్లు చేసుకునే క్రమంలో బుక్స్, ఫీజు, యూనిఫామ్ ఫీజు, బస్సు ఫీజు నానా రకాల పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను తీసుకోవాలని విచ్చలవిడిగా ఫీజుల పేరుతో వసూలు చేయడం సరైదికాదని తెలిపారు. జిల్లాలో గుర్తింపులేకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై విద్యాశాఖాధికారులకు తెలియజేసినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వాటిపై తగు చర్యలు తీసుకొని ఫీజులకు కళ్లెం వేయాలని కోరారు. కార్యక్రమంలో యూఎస్ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రకాష్, డియస్‌యూ జిల్లా అధ్యక్షులు శరత్, ఎస్ఏయస్ఎఫ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ఆపండి- కలెక్టర్ సృజన

కర్నూలు, మే 15, ప్రభాతవార్త : బాల్య వివాహాల అంశంలో ప్రముఖంగా కర్నూలు జిల్లా పేరు విన్పడుతూ ఉంటుందని, ఈ పేరును తొలగించేలా జిల్లాలో బాల్య వివాహాలను ఆపాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వి.సి.హాల్ లో సోషియల్, బిహేవియర్ చేంజ్ కమ్యూనికేషన్ సెల్ సబ్యుల సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదరికం, నిరక్షరాస్యత, వలసలు, మూఢ నమ్మకాలు, ఆడపిల్లల భద్రత తదితర కారణాల వల్ల బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు..బాల్య వివాహాల నివారణక

విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు(వార్త ప్రభావం)

మంత్రాలయం,మే 15,ప్రభాతవార్త:మంత్రాలయం మండలంలోని విత్తనాల వ్యాపారస్తులు పత్తి,మిరప విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ అన్నారు.ప్రభాతవార్తలో ప్రచురితమైన అధిక ధరలకు విత్తనాలు అమ్మకం అనే శీర్షికకు స్పందిస్తూ సోమవారం మండల పరిధిలోని మాధవరం,మంత్రాలయంలో ఉన్న దుకాణాలను తనిఖీ చేశారు.విత్తనాల స్టాకు,రిజిస్టర్‌లను పరిశీలించారు. విత్తనాలు విక్రయించిన బిల్లులను తనిఖీ చేశారు.ఎంఆర్‌పి ధరలకుంటే ఒక్క రూపాయి కూడి అధికంగా అమ్మడానికి వీలులేదన్నారు.ప్రతి దుకాణంలో ధరల పట్టికను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.కాబట్టి ఎవ్వరు కూడా విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని తెలిపారు.

శ్రీశైలం మల్లన్నకు సహస్రదీపార్చనలు

శ్రీశైలంప్రాజెక్టు,మే15,ప్రభాతవార్త : శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు.ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హరతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామి అమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు.మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామి అమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం ఆనవాయితి. దేవస్థానం అదికారులు, అర్చకస్వాములు,వేద,ఆగమ పండింతులు పాల్గొనా ్నరు.

మానవత్వాన్ని చాటుకున్న మంత్రి గుమ్మనూరు జయరాం

ఆలూరు,మే 15,ప్రభాతవార్త : ఆలూరు నియోజకవ ర్గం లోని హాలహర్వి మండలం బాపురం గ్రామానికి చెందిన సుజాత అనే పేదింటి ఆడపడుచుకు మంత్రి గుమ్మనూరు జయరాం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. సోమవారం పెళ్లికార్డు అందచేయడానికి మంత్రి ఇంటికి వచ్చిన సుజాతకు వెంటనే మంత్రి స్పందించి పెళ్లి ఖర్చుల కోసం నగదు,బియ్యం, ఆయిల్ మనవడు ఇసాన్ సాయితో కలిసి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. మంత్రి సహాయం పట్ల సుజాత తల్లిదండ్రులు గంగమ్మ,మస్తాన్‌లు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మదర్స్‌డే రోజున కన్నతల్లికి కన్నీరు మిగిల్చిన కుమారుడు

ఆదోని రూరల్,మే 15,ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా మాతృ దినోత్సవ సంబరాలు చేసుకుంటుంటే ఒక కన్నతల్లికి ఆమె కుమారుడు మాత్రం మాతృదినోత్సవం బదులుగా కన్నీటి దినోత్సవాన్ని మిగిల్చాడు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని నాగలాపురం గ్రామానికి చెందిన ఈడిగ ధనఆంజనేయులు,ఈడిగ సుభద్రమ్మ దంపతులకు ముగ్గురు సంతానం అయితే దాదాపు గత పది ఏళ్ల క్రితం ఈడిగ సుభద్రమ్మ భర్త ఈడిగ ధనఆంజనేయులు ఆత్మహత్య చేసుకుని మృతిచెందాడు. ఇప్పుడు మాతృదినోత్సవం రోజున సుభద్రమ్మ కుమారుడు అశోక్(17) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. అప్పుడు భర్త..ఇప్పుడు కుమారుడు.. ఆత్మహత్యలు చేసుకుని తనను ఒంటరి పక్షిగా మిగిల్చారని ఆమె కన్నీరు మున్నీరుగా విలపించింది. అశోక్ అనే యువకుడు మరియు వాళ్ల చిన్నాయన సీతారాం కుటుంబ సభ్యులతో కలిసి ఉపాధి కోసం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లో ఉపాధి పనులు చేస్తూ జీవనం కొనసాగించేవారు. అయితే ఆదివారం ఎవరూ లేని సమయంలో అశోక్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వారి కుటుంబ సభ్యులు గృహప్రవేశం హడావుడిలో ఉండగా ఈ విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన హైదరాబాద్‌కు వెళ్లి అశోక్ మృతదేహాన్ని సోమవారం స్వగ్రామానికి తీసుకొచ్చారు. చిన్న వయసులోనే ఆ యువకుడు ఇలా ఆత్మహత్యకు పాల్పడడంతో కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కన్నీటి పర్యాంతమయ్యారు.

గడప గడపక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మహానంది, మే 15, ప్రభాతవార్త: మండలంలోని గాజులపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పాల్గొన్నారు. సోమవారం గాజులపల్లె గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన సంక్షేమ పతకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు వుంటే తన దృష్టికి తేవాలని తెలిపారు ఇటీవల గాజులపల్లె గ్రామానికి చెందిన అశోక్ అనే యువకుడు కాలికి ఇన్‌స్పెక్షన్ కావడం వల్ల నడవలేని స్థితిలో వున్న ఎమ్మెల్యే చక్రపాణిరెడ్డి దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సుమారు రూ.4 లక్షలు ప్రభుత్వం నుంచి సహాయం అందజేశారు. అందుకు ఆయనకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామప్రజలు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

– సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్లు లాంటివి – జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి

అవుకు,మే15,ప్రభాతవార్త: అవుకు మండలంలోని సుంకేసుల గ్రామ సచివాలయ పరిధిలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్వహించారు.గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,అవుకు మండల జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మిలకు గ్రామ ప్రజలు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ అర్హులైన ప్రతిఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని ఆయన అన్నారు.అలాగే సుంకేసుల గ్రామ సచివాలయ పరిధిలో రూ.2.75కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు.రూ.1.75కోట్లతో నూతనంగా నిర్మించిన ఆకుమల్ల,సుంకేసుల వయా చనుగొండ్ల గ్రామం మీదుగా నూతనంగా నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించారు.అలాగే రూ.21.80లక్షలతో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రం మరియు రూ.10లక్షలతో నిర్మించిన సీసీరోడ్లను అలాగే రూ.10లక్షలతో నూతనంగా నిర్మించిన మంచినీటి పైప్‌లైన్లను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు.అనంతరం నాడు-నేడు పథకం ద్వారా రూ.58.48లక్షలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5 అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని సంక్షేమ పాలనను పేదలకు మరింత చేరువ చేయడానికి ప్రతి గ్రామ సచివాలయం పరిధిలోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు.అదే విధంగా చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలల్లో ఇప్పటికే 99శాతం మేర నెరవేర్చిన ఘనత మన

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధిని కూడా సమానంగా రెండు కళ్లలాగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చూసుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే నేడు సుంకేసుల గ్రామ సచివాలయ పరిధిలో రూ.2.75కోట్లతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని ఆమె తెలియజేశారు.వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యూత్ లీడర్ కాటసాని ఓబుళరెడ్డి,వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,మండలస్థాయి అధికారులు ఎంపిడివో ఆజాంఖాన్, తహసీల్దార్ శ్రీనివాసులు,డిప్యూటీ తహసీల్దార్ పోతుల ప్రసాద్‌బాబు,ఈవోఆర్డీ రామకృష్ణవేణి,డాక్టర్ ఐశ్వర్య,ఏఈలు కృష్ణారెడ్డి,పక్కీరయ్య, కరీముల్లా,మండల సచివాలయ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం,చల్లా చరణ్‌రెడ్డి,చల్లా చైతన్యరెడ్డి,సుంకేసుల గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు పార్థసారథిరెడ్డి,పాల నాగేశ్వరరెడ్డి,చిన్న తులసిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి,పురుషోత్తం నాయుడు,భాస్కర్‌రెడ్డి,నాగేశ్వరరెడ్డి,గుర్రెడ్డి,వెంకటేశ్వరరెడ్డి, నారప్పరెడ్డి,వెంకట చౌదయ్య,రామచంద్రుడు,రాజేష్,శ్రీనివాసులు,ఆకుమల్ల నాగేశ్వరరెడ్డి,సచివాలయ సిబ్బంది,వలంటీర్లు,గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి

- రెండు కిలోమీటర్ల మేర పూలవర్షం కురిపించిన వకీల్‌సాబ్

- అడుగడుగునా జన నీరాజనం

-నారా, నందమూరి కుటుంబాల కలయికతో ఉత్సాహంగా అడుగులు

బండిఆత్మకూరు, మే 15, ప్రభాతవార్తః ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి యువ నా యకుడు జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌యువగళం పాదయాత్రకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. బండిఆత్మకూరు మండలం సంతజూటూరు గ్రామానికి చేరువలో వకీల్‌సాబ్ ముమ్మడి నాగ కృష్ణారెడ్డి అధ్వర్యంలో సుమారుగా 2 కిలోమీటర్ల మేర పూలవర్షం కురిపించి పాదయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం సంతజూటూరు బస్టాండ్ అవరణలో రైతులతో లాయర్ కృష్ణారెడ్డి రైతులతో కలిసి రైతు సమస్యలపై నారా లోకేష్‌కు వినతిపత్రం అందజే శారు. సర్పంచ్ యలగల రామచంద్రుడు నారా లోకేష్‌కు నాగలిని బహుకరించారు. అలాగే పంట పొలాల్లో పనిచేసు న్న మహిళలను కూడ వారి సమస్యలపై స్పందిస్తు వచ్చే టిడిపి ప్రభుత ్వంలో మీకందరికి న్యాయం జరుగుతుందని హామి ఇస్తున్నానని తెలిపారు. వందరోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా పాదయాత్రలో తల్లి నారా,నందమూరి కుటుంబ సభ్యులు పాదయాత్రలో నడిచారు. లోకేష్ తల్లి భువనేశ్వరీ కుటుంబ సభ్యులు నారా లోకేశ్వరీ, హైమావతి, ఇందిర, నందమూరి జయశ్రీ, నందమూరి దేవాన్, నందమూరి మణి, సిహెచ్ శ్రీమాన్‌తో పాటు సిహెచ్ చాముండేశ్వరీ, గారాపాటి శ్రీనివాస్, కాంటమనేని దీక్షిత, కాంటమనేని బాబి, ఎనిగళ్ల రాహుల్‌తో పాటు తెలంగాణ టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, సీనియర్ నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు షకిలారెడ్డి, యువత అధ్యక్షులు పొగాకు జయరాంలు పాల్గొని విజయవంతం చేశారు. కుటుంబ సభ్యులను, బందువులు వచ్చిన తీరును చూసి ప్రజల్లో ఉత్సాహకరమైన వాతావరణం చోటుచేసుకుంది. వందరోజులు పూర్తి అయిన సందర్భంగా పాదయాత్ర విశేషాలతో టిడిపి నేత విజయవాడ ఎంపీ సోదరుడు కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రత్యేక సంచికను తీసుకువచ్చారు. శ్రీశైలం నియోజకవర్గం క్యాంపు సైట్ వద్ద సోమవారం యువనేత నారా లోకేష్ ప్రత్యేక సంచిక జనహృదమైన నారా లోకేష్ అవిష్కరించారు. మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్రయాదవ్, పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ ఎమె ్మల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు, దూండి రాకేష్, యువగళం మీడియా కో-ఆర్డినేటర్ బివి వెంకటరాముడు, బాష్యం ప్రవీణ్, మాజీ దేవస్థానం చైర్మన్ కంచర్ల సురేష్‌రెడ్డి, ముమ్మడి నాగేంద్రారెడ్డి, మనోహర్ చౌదరి, వెంగళరెడ్డిపేట శ్రీనివాసులు, మధు భూపాల్, నాగేశ్వర్‌రావు, మహేశ్వర్‌రెడ్డి, చాంద్‌బాష,తాటికొండ బుగ్గరాముడు, నందిపాటి నరసింహారెడ్డి, బోధనం మల్లేశ్వర్‌రెడ్డి,శ్రీశైలం వాల్మీకి సాధికారత కమిటీ కన్వీనర్ సురేష్, టిడిపి నేతలు పాల్గొనా ్నరు.

గల్లంతయిన యువతి మృతదేహం లభ్యం

అవుకు,మే15,ప్రభాతవార్త: అవుకు పట్టణం తిమ్మరాజు జలాశయంలో బోటింగ్ ప్రమాదంలో గల్లంతయిన యువతి సాజిదా(20)మృతదేహం సోమవారం ఉదయం లభ్యమైంది.ఆదివారం జరిగిన ప్రమాదంలో సాజిదా మృతదేహం కోసం ఏపీఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ముమ్మరంగా గాలింపులు జరపగా సోమవారం ఉదయం యువతి మృతదేహం ఆచూకీ కనుగొన్నారు.కోవెలకుంట్ల పట్టణానికి చెందిన రసూల్ ఆదివారం సెలవు దినం కావడంతో అవుకు రిజర్వాయర్ బోటింగ్ షికారుకు రావడం బోటు బోల్తా పడడంతో ఇద్దరు మృతిచెందగా మరొకరు గల్లంతైన విషయం తెలిసిందే.గల్లంతయిన మృతదేహాన్ని వెలికితీయడానికి రెస్క్యూ టీమ్ రంగంలోకి దిగి మృతదేహాన్ని వెలికితీయడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న పలు పార్టీల నాయకులు అవుకు జలాశయం వద్దకు వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు.బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఇంటెలిజెన్స్ హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రసూల్ సుపరిచితుడని అతని కుటుంబంలో ఈ సంఘటన జరగడం బాధాకరమని ఆయన తెలియజేశారు.బోటు నడిపే డ్రైవర్ సెలవు మీద వెళ్లడంతో అతని స్థానంలో మరొక వ్యక్తి బోటింగ్ నడపడం జరిగిందని డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం జరిగిందని మున్ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మరింత కట్టుదిట్టమైన బోటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.అదే విధంగా బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ అవుకు రిజర్వాయర్‌లో బోటు విహారయాత్రకు వెళ్లి బోటు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం చాలా బాధాకరమైన సంఘటన అని ఆయన తెలియజేశారు.రసూల్ కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన తెలిపారు.అలాగే అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అవుకు రిజర్వాయర్‌లో గత ఐదు సంవత్సరాల నుండి కూడా ఏనాడు కూడా ఏ చిన్న సంఘటన కూడా జరగలేదని డ్రైవర్ నిర్లక్ష్య ం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన తెలియజేశారు.అలాగే బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు.అదే విధంగా అవుకు జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ చెన్నంపల్లె గ్రామంలో వివాహ వేడుకకు హాజరై దగ్గర్లో ఉన్న అవుకు రిజర్వాయర్‌లో బోటు విహారయాత్రకు వెళ్లి బోటు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం చాలా బాధకరమైన సంఘటన అని ఆమె అన్నారు.అలాగే బాధిత కుటుంబాలను ఆమె పరామర్శించి కుటుంబాలకు ధైర్యం చెప్పారు.

ప్రమాదానికి గురైన బోటు టూరిజం శాఖది కాదు : డీపీఆర్‌వో

అవుకు జలాశయంలో ప్రమాదానికి గురైన బోటు ఏపీ టూరిజం శాఖదికాదని పర్యాటక అధికారి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.సంబంధిత బోటు ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారని టూరిజంశాఖ వారిదికాదని జలాశయంలో బోటు నడిపేందుకు ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇచ్చామన్నారు.ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున ్న బోటు రెన్యువల్స్‌కు సంబంధించి ఎలాంటి అనుమతులు రాలేదని ఆయన తెలియజేశారు.

కార్పోరేట్ స్థాయిలో ఆస్పత్రిలో సేవలు

నందికొట్కూరు,మే 15,ప్రభాతవార్త: పట్టణంలో కార్పోరేట్ స్థాయిలో నియోజకవర్గం ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రిలో సేవలు అందుతాయని ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆస్పత్రిలో రూ.4.5 కోట్లతో నూతనంగా నిర్మించిన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వైద్యాధికారి డా.రాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అందులో భాగంగానే కోట్లాది రూపాయలతో ఆస్పత్రులలో అన్ని సౌకర్యాలు కల్పిస్తు రోగులకు సేవలు అంధించేందుకు కృషి చేస్తున్నారని, ఇక్కడ వైద్యులు అంధిస్తున్న సేవలు మరువలేనివని, ప్రతి నెల జరిగే అభివృద్ధి కమిటీ మీటింగులో నాదృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారించానని, ఇక్కడ మొదటగా వైద్యశాల నిర్మించేందుకు 5ఎకరాలు భూమిని బద్రిశెట్టి కుటుంబం ఇవ్వడం హర్షణీయమని, ప్రస్తుతం 30 పడకలుగా ఉన్న ఆస్పత్రిని త్వరలో 100 పడకల వైద్యశాలగా మారుస్తామని దీనిపై సి.ఎం.కు నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నాలుగు ఏళ్ళుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని చెబుతున్నారని, దానికి లెక్కలుతో సహా చేసిన అభివృద్ధిపై సమాధానం ఇచ్చామన్నారు. ఇక్కడ పూర్తిస్థాయిలో అన్ని రకాల డాక్టర్లు ఉన్నారని రాత్రుల యందు కూడ చికిత్సలు అంధిస్తారని, ఆస్పత్రి ఆవరణంలో ఆస్పత్రికి వచ్చే వారి కోసం బయట చెట్లు, షెడ్లు వేసేందుకు దాతలు సహకరించాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతు ఆస్పత్రి అభివృద్ధికి తమ వంతుగా అన్ని సహాయ సహకారాలు అంధిస్తామన్నారు. మిడుతూరు ఆస్పత్రికి దాదాపు రూ.70 వేలు విలువ చేసే టేబుళ్ళ ఇస్తానని తెలిపారు. ఏపి వివిపి డి.సి.హెచ్. డా.జఫ్రుల్లా మాట్లాడుతు ప్రభుత్వం వైద్యశాలలో పూర్తిస్థాయిలో ప్రజలకు సేవలు అంధించేందుకు నూతన భవనాలు, తగిన సిబ్బందిని నియమిస్తున్నదన్నారు. అనంతరం స్థల దాతలను ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, డాక్టర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, ఎం.పి.డి.ఓ.శోభారాణి, మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్, రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ రమాదేవి, డా.ప్రసాద్‌నాయక్, డా.రాజశేఖర్, డా.సునీల్‌కళ్యాణ్, డా.జక్కి, ల్యాబ్‌టెక్నిషియన్ సత్యనారాయణ, హెడ్ నర్స్ భువనేశ్వరి, కౌన్సిలర్లు లాలుప్రసాద్, జాకీర్‌హుశ్శేన్, రవూఫ్, దేశెట్టి సుమలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం..జగన్ జైలుకు వెళ్లడం తథ్యం

– డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి

బేతంచెర్ల,మే15,ప్రభాతవార్త: రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని అంతే వేగంగా జగన్‌కు జైలుకు పోవడం కూడా తథ్యమని డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు.సోమవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని ఆర్‌ఎస్ రంగాపురం నుండి మద్దిలేటిస్వామి ఆలయం వరకు టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరిల ఆధ్వర్యంలో చేపట్టిన సంఘీభావ యాత్రకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న అరాచకాల పై ప్రజలు విసిగెత్తిపోయారని ఆయన అన్నారు.పాదయాత్ర చేస్తూ రైతులను ఎవరిని అడిగినా టీడీపీ ప్రభుత్వమే కావాలి నారా చంద్రబాబు నాయుడే ముఖ్యమంత్రి అవ్వాలని ముక్త కంఠంతో చెబుతున్నారని ఆయన అన్నారు.నారా లోకేశ్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రకు ప్రజల్లో మరింత చైతన్యం పెరిగిందని ఆయన అన్నారు.దీంతో రాబోవు ఎన్నికల్లో టీడీపీ అత్యధిక సీట్లతో అధికారం చేపట్టబోతుందని ఆయన అన్నారు.యువగళం పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు కల్పించిన 400రోజులు 4వేల కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతమవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ముందుగా ఆర్‌ఎస్ రంగాపురం నుండి టీడీపీ

నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాదయాత్రగా మద్దిలేటిస్వామి క్షేత్రాన్ని చేరుకోవడం జరిగింది.అనంతరం స్వామివారికి 100 టెంకాయలను కొట్టారు.ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గం బీసీసెల్ అధ్యక్షులు ఎర్రమల్ల నాయుడు,డోన్ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్,ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాయక్,కౌన్సిలర్లు రామాంజనేయులు,రామగోపాల్,తిరుమలేష్ చౌదరి,ఉన్నం చంద్రశేఖర్,ఉన్నం సుధాకర్,ఐటీడీపీ మాధవ్,చంద్ర,మద్దిలేటి,లొడ్డ శేఖర్,రామ్మూర్తి ,నంద్యాల మధు,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

లోఫర్ నువ్వా, మేమా

- ప్రజలే తరిమి కొట్టే రోజులు ఉన్నాయి

-శిల్పా నీ స్థాయి ఏమిటో ప్రజలకు తెలుసు

-లోకేష్‌ను విమర్శించే అర్హతా ఉందా చీటర్

బండిఆత్మకూరు, మే 15, ప్రభాతవార్తః శ్రీశైలం నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాలుగా అవినీతికి దందాకు దోపిడికి నిలయంగా మారి ప్రజలను మోసగించి కోట్లు సంపాదించిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఘన చరిత్ర నియోజకవర్గ ప్రజలందరికి తెలుసని డబ్బు మదంతో అధికారం ఉందన్న అహంకారంతో ఎగిరిపడవద్దని నువ్వా లోకేష్‌ను విమర్శించేది అంటూ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులో వర్ధన్‌బ్యాంకు ముసుగులో ప్రజల సొమ్ము రూ.8 కోట్లు కొట్టేసిన నువ్వు చీటర్ కాదా అని ప్రశ్నించారు. శ్రీశైలం దేవస్థానంలో తాత్కాలిక దుకాణాలు పెట్టించింది నువ్వు కాదా, ఒక్కొక్క దుకాణానికి రూ.3 లక్షలు వసూలు చేయలేదా? శ్రీశైల దేవస్థానాన్ని మీ దోపిడీ కేంద్రంగా మార్చుకున్నది నిజం కాదా 2014 ఎన్నికల ముందు దేవస్థాన ప్రాంగణంలో షాపులు ఉన్నాయా, నీ తమ్ముడు భువనేశ్వర్‌రెడ్డి, అతని అనుచరుడు రజాక్‌లు కలిసి ఒక్కొక్క దుకాణానికి రూ.3 లక్షలు వసూలు చేయలేదా అని ప్రశ్నించారు. చక్రపాణిరెడ్డి బాగోతాలు చాల ఉన్నాయని టిడిపి ప్రభుత్వం వచ్చాక నీవు ఎక్కడా దాక్కున్నా తీసుకువచ్చి బొక్కలే వేసేది మేమే అని పేర్కొన్నారు. దేవస్థానం భూములు అక్రమించింది. నిజం కాదా ఎకరాకు రూ.2 లక్షలతో నియోజకవర్గంలో ఎక్కడా భూమి లేదు దేవస్థానం భూములు 250 ఎకరాలు ఉంటే వాటిలో మీ అనుచరుడు 40 ఎకరాలు అక్రమించింది నిజం కాదా అంటూ ప్రశ్నించారు. శిల్పాకు కొవ్వు బాగ ఎక్కువైంది. దాన్ని ఎప్పుడు ఎలా బయటకు తీయాలో మాకు బాగ తెలుసు రాజకీయాల్లో ఉండి విలువలు విస్మరిస్తే ఏవరి మెప్పుకోసమే నువ్వు మాట్లాడడం తగదని నోరు అదుపులో పెట్టుకోకుండా మాట్లాడితే భవిష్యత్తులో నువ్వు పెట్టె కేకలకు ఏవరు దగ్గరకు రారు అని హెచ్చరించారు. శిల్పాకు విలువలు, విశ్వసనీయత లేదని గతంలో శ్రీశైలంలోని పాతాళ గంగమ్మ సాక్షిగా పార్టీ మారనని ప్రమాణం చేసిన నీవు నెలలోపే పార్టీ మారావు అని మరలా ఇప్పుడు సిగ్గులేకుండా ప్రమాణం చేస్తామని ఎలా చెప్పావు అంటూ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి నిలదీశారు. శిల్పా అవినీతి దోపిడిని తానునిరూపిస్తానని జనంలోకి రమ్మంటే ఎందుకు రారు అన్నారు. కాలం ఎప్పుడు ఒకే